COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,

ప్రచురణార్థం/ ప్రసారార్థం : తేది : **26 ఆగష్టు,2021.**

## కృష్ణానదీ జలాల పంపిణీ సమస్యను రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి – సి.పి.ఎం

కృష్ణానదీ జలాల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం కె.ఆర్.ఎం.బి కు లేఖ వ్రాసింది. ఇంతకుముందే తెలంగాణ ప్రభుత్వం కూడా ఇదే విషయంపై తన అభిప్రాయాన్ని కె.ఆర్.ఎం.బి కి లేఖ ద్వారా తెలియజేసింది.

సున్నితమైన నదీజలాల పంపిణీ సమస్యను రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సామరస్యంగా చర్చించుకుని పరిష్కరించుకోవాలని సి.పి.ఎం(ఐ) రాష్ట్ర కమిటీ గతంలోనే కోరింది. ఉభయ రాష్ట్రాల ప్రయోజనాల రీత్యా ఈ దిశగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సున్నితమైన కృష్ణానదీ జలాల పంపిణీ విషయంపై చర్చించేందుకు అఖిల పక్ష సమావేశం జరపాలని సి.పి.ఐ(ఎం) కోరుతున్నది.

## గంగవరం పోర్టు వాటాలు అదానికి అమ్మడం రాష్ట్రానికి హానికరం – సి.పి.ఎం

గంగవరం పోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న 10.4 శాతం వాటాలను పూర్తిగా అదాని కంపెనీకి రూ 644 కోట్లకు అమ్మడాన్ని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తున్నది. గంగవరం పోర్టు వాటాలు అమ్మడం విశాఖ స్టీల్‌ప్లాంట్, రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం మెడపై మోడీ ప్రభుత్వం కత్తిపెట్టి రాష్ట్రం వాటాలను అదాని కంపెనీకి అప్పగించేటట్లు వత్తిడి తెచ్చింది. ఆ ఒత్తిడికి రాష్ట్ర ప్రభుత్వం తలొగ్గడం శోచనీయం.

గతంలో కృష్ణపట్నం పోర్టును నవయుగ కంపెనీ నుంచి బలవంతంగా లాక్కొన్నారు. రాష్ట్రంలోని ప్రధాన ఓడరేవుల నుంచి జరిగే ఎగుమతి దిగుమతులు జలరవాణా చార్జీలు విపరీతంగా పెంచుతారు. గంగవరం పోర్టులో అదాని యాజమాన్యం “సున్నపురాయి” ధరలు భారీగా పెంచింది. రాష్ట్రానికి వచ్చే ఆదాయం వాటా శాశ్వతంగా కోల్పోతాము. ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థికంగా నష్టం జరుగుతుంది.

దేశంలోని విశాఖ పోర్టుతో సహా మైనర్ పోర్టులు, మేజర్ పోర్టులను ఆశ్రిత పెట్టుబడిదారుల కోసం ప్రైవేట్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం పోర్టు చట్టాన్ని సవరించింది దేశంలోని పోర్టులను అదాని కంపెనీకి అప్పగించేందుకే.

రాష్ట్ర ప్రభుత్వం గంగవరం పోర్టు వాటాలు అమ్మాలని తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తోంది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి